# నీడల మాటున నిజం

యన్నకులశాలిని

ట్రింగ్.... ట్రింగ్....

నిశ్శబ్దాన్ని చీలుస్తూ భయంకరంగా మ్రోగింది బజ్జర్.

గాఢనిద్రలో వున్న నందితాదేవి వులిక్కిపడి కళ్ళు తెరచింది. 'యింత రాత్రివేళ బజ్జరు నొక్కేవాళ్ళు ఎవరు?'

భృకుటి ముడిచి ఆలోచిస్తూ కాసేపు అలాగే వుండిపోయింది. అంతలో మరోమారు బజ్జరు మ్రోగింది.

నందితాదేవి గుండె దడదడలాడింది.... ఒళ్ళంతాచిరు చెమటలు పోశాయి. ఒణుకు శరీరంతో నెమ్మదిగా మంచం దిగి. అస్తవ్యస్తంగావున్న నైట్‌ఫ్రాక్‌ను సరిచేసుకొని మెల్లగా అడుగులో అడుగువేస్తూ ముందు గదిలోకి వెళ్ళి లాక్ చేసివున్న డోర్‌ని తెరవబోయింది. కాని ... తలుపు తెరవడానికి ఆమెకు భయంవేసింది....

బయట ఏ ఆగంతకుడో. జులాయి మనిషో పొంచి వుంటే....!

ఆమె కాళ్ళు ఒణికాయి.

"తను వంటరిగా వుండడం పసిగట్టిన ఏ పోకిరి వెధవో యిక్కడికి రాలేదుకదా."


ఆలోచనలు పరిపరి విధాల పోతుంటే తడారిపోతున్న కంఠాన్ని సరిచేసుకొని—

"ఎవరు?" అంది నందితాదేవి.

బజ్జరు మోత మోగింది

కాని—

బదులు మాత్రం రాలేదు.



మెల్లగా క్రిందకు వంగి 'కీ' హోల్‌లో నుంచి తొంగి చూసింది.

కాని ఎవ్వరూ కనిపించలేదు....

ధైర్యాన్ని చిక్కబట్టుకొని నెమ్మదిగా బోల్ట్ తీసి స్వింగ్‌డోర్‌ను మెల్లగా కొంచెం ప్రక్కకులాగి బయటకు తొంగిచూసింది.

బయట ఎవ్వరూ లేరు.

నెమ్మదిగా తన చూపులను వీధి మలుపు వరకు సారించింది. కాని రోడ్ అంతా నిర్మానుష్యంగా వుంది. ఎక్కడా జన సంచారం వున్న అలికిడే లేదు.

అయితే బజ్జరు నొక్కిన వాళ్ళెవరు? అర్థం కాలేదామెకు.

ఈ ప్రదేశంలో ప్రేతాత్మలుగాని నివాసం చేయడం లేదుకదా....

ఆ ఆలోచన రాగానే ఆమె గుండెదడదడలాడింది...కాళ్ళు సన్నగ వణికాయి ... గభాల్న డోర్‌లాక్ చేసి గబగబా తన గదిలోకి వెళ్ళి బ్లాంకెట్‌ను ముఖం మీద వరకూ పూర్తిగా కప్పుకొని పడుకుంది.

ఒక వంక వుక్కపోత .. మరోవంక భయం... ఆమె శరీరం స్వేదంతో తడిచి ముద్దయిపోతోంది.... అయినా ఆ బ్లాంకెట్‌ను తొలగించలేదు.

కాసేపటి తరువాత ఆమెలో షివరింగ్ కొంచెం తగ్గింది.... మెల్లగా నిద్రపోవడానికి ప్రయత్నించిందామె..

అంతలో—

టక్..టక్..టక్...

ఎవరిదో బూటుకాళ్ళ అడుగులచప్పుడు.

వులిక్కిపడి కళ్ళు తెరిచిందామె..నెమ్మదిగా ముఖం మీద నుంచి బ్లాంకెట్‌ను తొలగించి చెవులు రిక్కించి వినసాగింది. ఆ అడుగుల చప్పుడు రానురాను దగ్గర వసుతున్నట్లు అనిపించింది.ప్రాణాలుగుప్పెట్లో పెట్టుకొని చక్రాల్లాంటి కళ్ళను మరింత వెడల్పుచేసి చుట్టూ కలయ చూడసాగింది.

గదిలో బెడ్‌లైట్ లేత కాంతులు పరచుకొని వున్నాయి. విండోస్‌కు న్న కర్టెన్స్ గాలికి కదులుతున్నాయి.... తెరచి వున్న విండో వింగ్ ఒకటి గాలికి వూగిన

లాడుతూ కిర్ ...కిర్‌మని చప్పుడుచేస్తోంది


మంచం దిగి ఆ విండో క్లోజ్ చేయాలనుకుంది.... కానీ .. ధైర్యం చాలలేదు. భయంతో అలాగే చూస్తూ వుండిపోయింది.

ఆమె గుండె లయ వేగం పెంచుకుంది ఆమె నేత్ర ద్వయం వలయాకారంలో తిరుగాడుతున్నాయి.... అలా తిరుగుతున్న ఆ కళ్ళు ఒక దగ్గర నిలిచిపోయాయి.

అక్కడ—

విండో కర్టన్ గాలికి కదులుతూంది.

ఆ కర్టన్ వెనుక—



ఎవరిదో నీడ!!

ఆమెకు పై ప్రాణాలు పైనేపోయాయి. ఆ ఆకారంకేసి చేష్టలుడిగిన దానిలా చూస్తుండిపోయింది.

అంతలో—

విండోగ్లాస్ కొంచెం ప్రక్కకు జరిగింది. అందులో నుంచి ఒక చేయి లోపలకు వచ్చింది.

ఆ చేతిలో—

రివాల్వర్....

ఆ రివాల్వర్ ట్రిగ్గర్ మీద ఆ ఆకారం చూపుడు వ్రేలు....

"కెవ్వు" మని కేకవేస్తూ స్పృహ కోల్పోయింది నందితాదేవి.

* * *

తడబడుతున్న అడుగులతో వడివడిగా పోలీస్ స్టేషన్‌లో అడుగు పెట్టింది నందితాదేవి.

"హెల్ప్‌మి యిన్‌స్పెక్టర్... ప్లీజ్.... నన్ను కాపాడండి...." ఆయాసంతో వగరుస్తూ అంది నందితాదేవి

"చెప్పండి మీకు వచ్చిన ఆపద ఏమిటి" నొసలు చిట్లించి చూశాడు వినీల్.

ఆమె ఏమీ చెప్పలేకపోయింది. భయానకమయిన ఆ దృశ్యాన్ని తలచుకొని భయంతో కంపించిపోతూ........ దోసిట్లో ముఖం దాచుకొని వెక్కి-వెక్కి ఏడ్వసాగింది.

ఆమె ప్రవర్తన వింతగా తోచింది వినీల్‌కి.

"ఏం జరిగిందో చెప్పండి........" అని మరోసారి ఆతృతగా అడిగాడు.

కాని ఆమె ఎలాంటి జవాబు చెప్పకుండా ఏడుస్తూనే వుంది.

"డోంట్ క్రయ్. ఫస్ట్ కంట్రోల్ యువర్ సెల్ఫ్" అన్నాడు.

కాసేపటి తరువాత ఏడుపు ఆపిందామె.

"టేక్ యువర్ సీట్"

ఎదురుగా ఉన్న కుర్చీ చూపించాడు.

నెమ్మదిగా ఆ కుర్చీలో ఒదిగి కూర్చుందామె.

అలా కూర్చున్న ఆమెను నిశితంగా పరిశీలించాయి వినీల్ కళ్ళు.

పసిమి ఛాయ. పసితనం పోని కళ్ళు. చిదిమిన పాలుగారు చెక్కిళ్ళు.. పారెట్ గ్రీన్ కలర్ మిడీలో అందంగా వుంది. భుజాలు దాటని కురులు చిందర వందరగా జీరాడుతున్నాయి. ఆచ్ఛాదన లేని ఆమె భుజాలు తెల్లగా నిగనిగ లాడుతున్నాయి.

"వాట్ కెన్ ఐ డూ ఫర్ యు........" ఆమెనే గమనిస్తూ అడిగాడు.

ఓ మారు కనురెప్పలు పైకెత్తి అతని కళ్ళలోకి చూసి....మళ్ళీ చూపులు దించేసుకుంటూ భారమైన వేడి నిట్టూర్పు విడిచింది.

"సంబడీ ఈజ్ ట్రైయింగ్ టు కిల్ మి...." నెమ్మదిగా చెప్పింది.

"యు మీన్ మర్డర్...." ఆశ్చర్యంగా చూశాడు వినీల్.

"ఎస్ ..." చిన్నగా తల ఆడించింది నదింతాదేవి.

"హత్యాప్రయత్నమా..! ఎవరు వాళ్ళు.."

"ఏమో ... అది తెలియకే మీ దగ్గరకు పరుగెత్తుకొచ్చాను...."

"మీకు 'ఎనిమీస్' ఎవరైనా వున్నారా"

"నో.... నేనింతవరకు ఎవ్వరికీ ఏ హానీ చేయలేదు ..."

"మరి.... ఎవరో మిమ్మల్ని హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఎలా భావిస్తున్నారు?"

ఆ రాత్రి జరిగిన విషయం అంతా విడమరచి చెప్పింది నందితాదేవి.

ఆమె చెప్పిన విషయం విని ఆశ్చర్యపోతూ— "యిదంతా ఏదో మిస్టరీలా వుందే...." అన్నాడు వినీల్.

ఆమె మాట్లాడలేదు. మౌనంగా తల దించుకొని కూర్చుంది.

ఆమె చెప్పిన విషయం ఆలోచిస్తూ ఆమెనే గమనించసాగాడు వినీల్.

ఆ రాత్రంతా భయంచేత నిద్రలేమితో గడపిన ఆమె వదనం వాడిపోయి వుంది. భయంకరమైన ఆ సంఘటనను చెబుతున్నప్పుడు కూడా ఆమె శరీరం సన్నగా వణకడం తను గమనించకపోలేదు. కాని.... ఈ ముగ్ధ మోహినిని చంపడానికి ప్రయత్నించే ఆ ఆగంతకుడెవరు?

ఈ కేసు చాలా యింటరెస్టింగ్‌గా తోచింది వినీల్‌కి. ఎలాగైనా ఆ కేసును తనే టేకప్‌చేసి అసలు ఆ ఆగంతకుడెవరో యిన్‌వెస్టిగేట్ చేసి పట్టుకోవాలి అని నిశ్చయించుకున్నాడు.

"ఓ. కె. మేడమ్.... మీరు యింటికి వెళ్ళండి.... మిమ్మల్ని చంపాలని ప్రయత్నించే ఆ వ్యక్తిని ఎలాగైనా సరే పట్టుకొని తీరుతాను...."

"థాంక్యూ యిన్‌స్పెక్టర్.... మీరు ఆ మాటంటేనే నాకు ధైర్యంగా వుంది. కాని నేను యిప్పుడు మళ్ళీ ఆ యింటికి వెళ్ళలేను. ఒకవేళ ధైర్యంచేసి వెళ్ళినా యిదే నా చివరి రాత్రి అవుతుందేమో.... అందుకే.... మీరు ఆ అగంతకుడిని పట్టుకొని ఉరికంబం ఎక్కించేవరకు నేను ఈ పోలీస్‌స్టేషన్‌లోనే తలదాచుకుంటాను" భయపడుతూ అంది.

"ఇక్కడా...." సంశయిస్తూ కాసేపు మౌనంగా వుండిపోయిన వినీల్ ఒక స్థిర నిర్ణయానికి వచ్చినవాడిలా తల పంకిస్తూ ఆమె వైపు తిరిగి- "మీరు యిక్కడే వుంటే ఆ ఆగంతకుడు మళ్ళీ ఈ ఛాయలకు రావడానికి భయపడవచ్చు.... కాబట్టి మీరు తిన్నగా యింటికి వెళ్ళండి. ఈ రాత్రి మీకు అండగా నేనుంటాను. మీరు యింట్లో వుండడం చూసి ఆ ఆగంతకుడు మళ్ళీ మీ యింటికి రావచ్చు. అప్పుడు వాడిని పట్టుకోవచ్చు...." అన్నాడు.

కాసేపు ఆలోచించిన మీదట "అలాగే"

## ప్రసంగ ప్రయాసం

ఆ రోజున ఆఫీసు నుంచి 3వ నెంబరు బస్సులో ఇంటికి పోతుండగా నాతోటి ప్రయాణీకులిద్దరి సంభాషణ నాకు కొంత ఆశ్చర్యాన్ని కలగజేసింది.

"ఏరా! ఫీవర్ వచ్చిందా?" అని ఒకతను అడగ్గా.

అతని మిత్రుడు కాబోలు "అప్పుడే ఎక్కడ ఫీవర్? ఇంకా బి. పి. దగ్గరే వున్నాము." అని సమాధానమిచ్చాడు.

నేను మొదటి వ్యక్తితో "అదేమిటండీ! ఎవరైనా ఫీవర్- అదే జ్వరం- పోవాలని కోరుకుంటారుగాని మీరేమిటి ఫీవర్ రాలేదా అని అడుగుతున్నారు?" అన్నాను. "అది కాదండీ. నేను ఫీవర్ హాస్పిటల్ బస్టాప్ వచ్చిందా అని నా మిత్రుణ్ణి అడిగాను. అంతేగాని జ్వరం రావాలని కోరుకోవడం లేదు" అని అతడు సమాధానమిచ్చాడు.

"మరైతే మీ మిత్రుడు బి. పి. దగ్గరే ఉన్నామని అన్నాడేమిటి?"

"ఓహో అదా! బి.పి. అంటే బర్కత్ పురా అని మావాడి అర్థం." అని మళ్ళీ ఆయన అన్నాడు.

"బలేవారండి! మీ మాటలు విని నేను మరోలా అర్థంచేసుకున్నాను. ఇంతకూ మీరు ఎక్కడ వుంటున్నారేమిటి?" అని అడిగాను.

"బ్లాక్ హోల్‌లో" అని సమాధానం వచ్చింది.

"సిరాజుద్దీన్ అనే పాలకుడు కొందరు ఇంగ్లీషువారిని ఇరుకైన గదిలో బంధిస్తే. ఊపిరాడక వారిలో కొందరు చనిపోయారని. దానిని బ్లాక్ హోల్ అంటారని చరిత్రలో చదువుకొన్నాము. కాని. ఈ హైదరాబాద్‌లో బ్లాక్‌హోల్ ఎక్కడుందండీ!" అని నా అనుమానం వెలిబుచ్చాను.

"అయ్యో చంపేశారు. మేము ఏదో ఎగతాళికి తెలుగు పేరును ఇంగ్లీషులోకి అనువాదం చేసి మాట్లాడుకుంటూ వుంటే. మీరు భారత చరిత్రనంతా తిరగేస్తున్నారే! నల్లకుంటను మేము ముద్దుగా ఆంగ్లంలో బ్లాక్ హోల్ అని పిలుచుకుంటాం లెండి" అని ఆయన తాపీగా జవాబిచ్చాడు.

అయ్యా. అందువల్ల మీరు ఫీవర్. బి.పి.ల ప్రక్కన బ్లాక్ హోల్ అంటే గాభరాపడాల్సిన అవసరం లేదు. మూడవ నెంబరు లేక 136వ నెంబరు బస్సులెక్కితే మీరు యీ చరిత్రాత్మక స్థలాల్ని దర్శించవచ్చు.

—ఎ. సోమసుందరరావు

అంటూ అతను చెప్పిన ప్లాన్‌కు అంగీకరించింది నందితాదేవి.

* * *

ఆ రాత్రి నందితాదేవి యింట్లో మకాం పెట్టాడు యిన్‌స్పెక్టర్ విసీల్.

అతనికి ముందుగదిలో పక్క వేసి ఆ ప్రక్కనే వున్న గదిలో తను పడుకుంది నందితాదేవి.

యిన్‌స్పెక్టర్ మాటలు విని ధైర్యంగా ఆ గదిలోకయితే వెళ్ళిపడుకుందిగాని.... అనుక్షణం ఆమెకు భయంగానే వుంది.... ఏ క్షణంలో ఏ ఆపదముంచుకొస్తుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ పడుకుంది.

బయట చీకటిగా వుంది.........దూరంగా నక్కలు అరుస్తున్నాయి .... బయటనుంచి వీస్తున్న గాలికి విండో వింగ్ ఒకటి కదులుతూ "కిర్....కిర్...."మని చప్పుడు చేస్తూంది.

విండో కర్టన్స్ గాలికి కదులుతున్నాయి.

నందితాదేవి కనురెప్పలు వేయడంకూడా మరచిపోయి భయంగా చూస్తోంది

ఆ ప్రదేశం అంతా నిశ్శబ్దంగా వుంది.

ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ—

ట్రయ్ ట్రయ్

భీకరమైన చప్పుడు.

నందితాదేవి వులిక్కిపడింది. ఆమె పై ప్రాణాలు పైనే పోయినంత పనయింది.

ఆ చప్పుడు విని వేగంగా పరుగెత్తు కొచ్చాడు విసీల్.

అతను ఆ గదిలోకి ప్రవేశించేసరికి నందితాదేవి బిడిగుడ్లు వేసుకుని విగ్రహంలా వుండిపోయింది.

అతను తల త్రిప్పి చూశాడు.

అక్కడ—

టేబిల్ మీద వున్న అలారం టైంపీస్ అదే పనిగా మ్రోగుతోంది.

వడివడిగా ముందుకు వెళ్ళి బటన్ నొక్కి అలారం ఆఫ్‌చేసి.... తరువాత నందితాదేవి దగ్గరకు వెళ్ళి ఆమెను పట్టి కుదిపాడు.

ఆమె తృళ్ళిపడి ఈ లోకంలోకి వచ్చింది.

"అలారం చప్పుడు విని భయపడ్డారా"- అడిగాడతను.

ఆమె మాట్లాడలేదు. నుదుటికి పట్టిన స్వేదాన్ని తుడుచుకుంటూ దీర్ఘంగా నిట్టూర్చింది.

"డోన్ట్ బి అఫ్రయిడ్.... టేక్ రెస్ట్" అని వెళ్ళిపోయాడతను.

ప్రక్కనున్న గ్లాసులో నీళ్ళు గడగడా త్రాగేసి ముఖం వరకూ దుప్పటి కప్పుకొని పడుకుందామె.

ముందుగదిలో పడుకున్న విసీల్ ఆ కేసు గురించే తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. నిమిషాలు గడిచాయి.

అంతలో—

నందితాదేవి గదిలో నుంచి 'కెవ్వు' మన్న కేక బిగ్గరగా వినిపించింది.

దిండు క్రింద వున్న రివాల్వర్‌ని చేతిలోకి తీసుకొని మెరుపులా ఆ గదిలోకి పరుగుతీశాడు విసీల్.

అతను వెళ్ళేసరికి మంచం మీద నందితాదేవి గిజగిజ కొట్టుకుంటూంది....

"వాట్ హేపెండ్...."

గర్జించినట్లుగా అడిగాడు విసీల్.

అతని కంఠం విని దగ్గున లేచి కూర్చుంది నందితాదేవి.

"ఎవడో బాస్టర్డ్.... నా గదిలో కొచ్చి నా పీక నులిమి చంపడానికి ప్రయత్నించాడు. మీరు వస్తున్న అలికిడి విని ఆ కిటికీలో నుంచి పారిపోయాడు...." భయంతో కంపించిపోతూ జీరవోయిన కంఠంతో అంది నందితాదేవి.

వేగంగా కిటికీ దగ్గరకు వెళ్ళి టార్చిలైట్ ఫోకస్ చేసి చూశాడు విసీల్. తరువాత బయటకు వెళ్ళి ఆ పరిసరాలన్నీ గాలించి వచ్చాడు కాని... అక్కడ ఎవ్వరూ కనిపించలేదు. యింత తక్కువ టైంలో ఆగంతకుడు ఎటు తప్పించుకుపోయాడు? ఈ హంతకుడెవరో బాగా ఆరితేరిన వాడిలా వున్నాడు. కాని.... యింత తక్కువ వ్యవధిలో ఈ పరిసరాలలో నుంచి తప్పించుకుపోవడమనేది మానవ మాత్రులెవరికీ సాధ్యపడే విషయం కాదు.... అయితే నందితాదేవి అనుమానించినట్లు నిజంగానే ఈ యింట్లో మానవాతీత శక్తులు వున్నాయా....!?

ఒళ్ళు జలదరించింది విసీల్‌కి.

* * *

విసీల్ చెప్పిన విషయమంతా విని తల త్రిప్పి ఆశ్చర్యంగా చూశాడు. శరత్.

"రియల్లీ యిట్ ఈజ్ ఏన్ యింటరెస్టింగ్ కేస్. దట్స్ వై ఐ హేవ్ టేకెన్ అప్ దిస్ కేస్...." వేగంగా పోతున్న జీప్‌లో నుంచి బయటకు చూస్తూ అన్నాడు విసీల్

"నీకు చిన్నతనం నుండీ యిలాంటి విషయాలంటే ఆసక్తి ఎక్కువే...నీ ప్రొఫెషన్ కూడా నీకు తగినట్లు దొరికిందిరా.." అనినవ్వి- "ఆవిడెవరో నాకోసారి చూపించరా.." అన్నాడు శరత్.

"ష్యూర్...." అన్నాడు విసీల్.

వేగంగా దూసుకుపోతున్న జీప్ ఒక్కసారిగా కీచుమని రొదచేస్తూ సడెన్ బ్రేకుతో ఆగిపోయింది.

నేను చెప్పిన అమ్మాయి అదిగో ఆ షపలో నుంచి బయటకు వస్తోంది.చూడు" అన్నా... వినీల్.

తల త్రిప్పి ఆసక్తిగా ఆ అమ్మాయిని చూసిన శరత్ ఒక్కసారిగా తృళ్ళిపడ్డాడు. ఆ తరువాత మెల్లగా ముందుకు వంగి వినీల్ విలో గుసగుసలాడినట్లుగా ఏదో గొణి గాడు.

"నో....ఐ....డోంట్ బిలీవ్...." నొసలు చిట్లించి నమ్మలేనట్లు చూశాడు వినీల్.

"బట్....యిట్ ఈజ్ ద ట్రూత్...." అన్నాడు శరత్ దృఢంగా.

* * *

యిన్స్పెక్టర్ వినీల్ పిలుపు మేరకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చింది నందితాదేవి.

"మెట్ మై ఫ్రెండ్...." అంటూ శరత్‌ని పరిచయం చేశాడు వినీల్.

అంతవరకూ ముఖానికి అడ్డుగా పెట్టుకొని చదువుతున్న న్యూస్‌పేపర్‌ను క్రిందికి దించాడు శరత్.

అంతే—

అతని ముఖం చూసిన నందితాదేవి ఒక్కసారిగా కెవ్వుమని కేకవేస్తూ.... విలువెళ్లావణకిపోతూతను కూర్చున్నచెయిర్‌లో నుంచి లేచి బయటకు పరుగెత్తబోయింది. కాని.... ఒడుపుగా ఆమె చేతిని గట్టిగా పట్టుకున్నాడు శరత్.

అంతలో తెల్లదుస్తులు ధరించినవ్యక్తులు నలుగురు లోనికి వచ్చి నందితాదేవిని ఈడ్చుకుపోయి బయటఆగివున్న వ్యాన్‌లో కుదేశారు.

నందితాదేవి బిగ్గరగా నవ్వింది .... పిచ్చిగా చూస్తూ వెకిలిగా నవ్వింది.

వ్యాన్ ఆ ప్రదేశాన్ని విడిచి ముందుకు దూసుకుపోయింది.

"నువ్వు చెప్పిందే నిజం.... కాని.... నమ్మలేని నిజం...." అన్నాడు వినీల్ వ్యాన్ వెళ్ళిన వైపే చూస్తూ....

"ఎస్.... ఈ నిజాన్ని నువ్వే కాదు.... మరెవ్వరూ నమ్మరు.... రూపం చూస్తే పుత్తడి బొమ్మలా వుంటుంది.... కాని.... ఈ మానసిక వ్యాధితో ఆమె చాలా కాలం నుంచి బాధపడుతూంది. ప్రతి క్షణం తనను ఎవరో చంపడానికి ప్రయత్నిస్తున్నారంటూ భయపడుతుంది. గాలి వీచినా. ఆకు కదిలినా భయమే.. లేనిపోని శబ్దాలను వూహించుకొని భ్రమపడుతుంది. ప్రస్తుతం ఈ అమ్మాయికి నేనే ట్రీట్‌మెంట్ యిస్తున్నాను.... ఈఅమ్మాయి తల్లిదండ్రులు బాగా డబ్బున్నవాళ్ళు .... అందుకే యింటి దగ్గరే ట్రీట్‌మెంట్ యిప్పిస్తున్నారు. అనుకోకుండా లాస్ట్ వీక్‌లో యింట్లోనుంచి తప్పించుకు పారిపోయింది.... ఈ అమ్మాయితల్లిదండ్రులు ఈమెకోసం గాలిస్తున్నారు...." అన్నాడు డాక్టర్ శరత్.

"ఈ ప్రదేశానికి కూడానాలుగు రోజుల క్రిందటే వచ్చిందట. ఓనర్‌తో మాట్లాడి ఆఇంట్లో రెంట్‌కి దిగిందట. ఆమె రూపం, ఆమె మాట్లాడే తీరు చూసి ఇంటి ఓనర్‌కు కూడా ఆమె పిచ్చిదన్న అనుమానం రానే లేదట" అని ఓ క్షణం ఆగి—

"పాపం పుత్తడి బొమ్మలాంటి ఈ అమ్మాయికి ఈ శాపం ఏమిటో........" జాలిగా అంటూ బాధగా నిట్టూర్చాడు వినీల్.


ఆపరేషను, ఇతర వైద్య చికిత్సలతో నిరాశచెందిన సోదర, సోదరీ మణులు అనేకులు మా సలహాలచే సంతానవంతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు.

మీకు బేబి/బాబు కావాలా



స్త్రీ, పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు.

వివరములు ఉచితం

పోస్టు ద్వారా చికిత్స గలదు.. ప్రతి మాసము లో స్వయముగా సంప్రదించుటకు

— తెనాలి —

గురువారం, ఆదివారం: మధ్యాహ్నం.. గం. 12-00 నుండి సాయంత్రం.. గం. 5-00 వరకు

— విజయవాడ —

మంగళవారం, బుధవారం, శనివారం: మధ్యాహ్నం.. గం. 12-00 నుండి సాయంత్రం.. గం. 5-00 వరకు

శ్రీనాగార్జున మూలికా కుటీరం

...రామాలయం వీధి, తెనాలి 522 202.. | 7వ లైను కేదారేశ్వరపేట, విజయవాడ. 520 003..






SUN

HEATER PLUGS

SIMPLE DESIGNERS

SOLE DISTRIBUTORS FOR A.P.

RAO AUTO SPARES

GOVERNORPET VIJAYAWADA-520 002

PHONES: 72287 & 62286